## 1. పరిచయము

వర్తించే బ్యాంకింగ్ -యేతర ఆర్థిక కంపెనీల కొరకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) చే జారీ చేయబడిన మరియు ఎప్పటికప్పుడు కాలానుగుణంగా RBI చే జారీ చేయబడే సంబంధిత ఇతర మార్గదర్శకాలకు అనుగుణంగా సదభ్యాసాల నియమావళిపై మార్గదర్శకాలకు సంబంధించి Whizdm (విజ్‌డమ్) ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("**కంపెనీ**") చే ఈ సదభ్యాసాల నియమావళి (**"కోడ్"**) రూపొందించబడింది. RBI చే ఎప్పటికప్పుడు కాలానుగుణంగా నిర్దేశించబడే ప్రమాణాలతో సమ్మతి వహించుటకై కంపెనీ ఎప్పటికప్పుడు కాలానుగుణంగా ఈ నియమావళికి సముచితమైన మార్పుచేర్పులు చేస్తుంది.

## 2. ఉద్దేశ్యాలు

2.1. కస్టమర్లతో వ్యవహరించుటలో సహేతుకమైన ప్రమాణాలను ఏర్పరచడం ద్వారా మంచి, సమంజసమైన మరియు పారదర్శక అభ్యాసాలను పాటించుట;

2.2. ఉన్నతమైన పని ప్రమాణాలను సాధించుటకై సమంజసమైన పోటీ ద్వారా మార్కెట్ శక్తులను ప్రోత్సహించుట;

2.3. సమంజసమైన మరియు హృదయపూర్వకమైన బాంధవ్యాన్ని ప్రోత్సహించే తీరులో కస్టమరుకు అన్వయం చేయుట;

2.4. చట్టము యొక్క నిర్దిష్ట ప్రక్రియను పాటిస్తూ, అవసరమైన చోట, వసూలు మరియు నిర్బంధ అమలును నిర్వహించుట.

## 3. వర్తింపు (అప్లికేషన్)

3.1. కంపెనీ యొక్క ఉత్పత్తులు మరియు సేవలను అందించే వారు లేదా ఒక ఉద్యోగిగా లేదా ఇతరత్రా ఏ తీరులోనైనా మరియు/ లేదా ఏ రూపములోనైనా కస్టమర్లతో మాట్లాడేవారు అందరికీ ఇది వర్తిస్తుంది.

3.2. ఏదైనా అనూహ్య సంభవ పరిస్థితుల్లో తప్ప, సాధారణంగా పనిచేసే వాతావరణం క్రింద ఈ నియమావళి వర్తిస్తుంది.

3.3. ఈ నియమావళి సమగ్రత యొక్క నైతిక సూత్రాలు మరియు పారదర్శకతపై ఆధారపడి ఉంటుంది మరియు చర్యలు ఇంకా వ్యవహారాలు అన్నీ నియమావళి యొక్క స్ఫూర్తిని అనుసరించి

ఉంటాయి.

## 4. నిబద్ధత

4.1. సమంజసంగా, సహేతుకంగా పని చేయడానికి మరియు ఈ రంగంలో అమలులో ఉన్న ప్రామాణిక అభ్యాసాలను నెరవేర్చడానికి కంపెనీ అన్ని వేళల్లోనూ శాయశక్తులా కృషి చేస్తుంది.

4.2. కంపెనీ కస్టమర్లతో సంభాషించే సందర్భంగా సంబంధిత చట్టాలు, నిబంధనలన్నింటికీ కట్టుబడి ఉంటుంది మరియు సమగ్రత మరియు పారదర్శకత యొక్క నైతిక సూత్రాలను నెరవేరుస్తుంది.

4.3. కస్టమర్లతో మాట్లాడేటప్పుడు, ఇంగ్లీషులో గానీ లేదా హిందీలో కానీ లేదా తగిన స్థానిక భాషలో కానీ ఈ క్రింది అంశాలకు సంబంధించి స్పష్టమైన సమాచారమును అందించడానికి అవసరమైన అన్ని చర్యలనూ కంపెనీ తీసుకుంటుంది:

i. తన వివిధ ఉత్పత్తులు మరియు సేవలు;

ii. షరతులు మరియు నిబంధనలు, వడ్డీ రేట్లు/సర్వీస్ ఛార్జీలు;

iii. కస్టమర్లకు లభించే ప్రయోజనాలు, ఏవైనా ఉంటే;

iv. ప్రశ్నలను ప్రస్తావించడానికి గాను సంప్రదింపు వ్యక్తులు, ఎవరైనా ఉంటే;

4.4. కోరిన మీదట కంపెనీ ఈ నియమావళి యొక్క ఒక నకలును కస్టమరుకు అందజేస్తుంది. ఈ నియమావళి దాని వెబ్‌సైట్ పైన మరియు ప్రతి బ్రాంచ్/ కార్యాలయములోనూ అందుబాటులో ఉంచబడుతుంది.

4.5. అప్పు ఇచ్చే విషయములో లింగము, కులము మరియు మతము ఆధారంగా కంపెనీ ఎటువంటి వివక్షనూ చూపదు.

4.6. కస్టమర్లకు సంబంధించిన సమాచారమును కంపెనీ చాలా కచ్చితమైన గోప్యతతో చూసుకుంటుంది మరియు చట్టం ప్రకారం అవసరమైతే, లేదా కస్టమరుచే అంగీకరించబడి లేదా అనుమతించబడితే తప్ప ఎటువంటి సమాచారమునూ పంచుకోదు.

4.7. తన కస్టమర్లకు వారి ఖాతా మరియు వారికి అందుబాటులో ఉండే సదుపాయాలకు సంబంధించిన సమాచారం పట్ల వారికి గల హక్కును తెలియజేయడానికి అవసరమైన చర్యలను కంపెనీ తీసుకుంటుంది.

4.8. కంపెనీ తన ప్రచార ప్రకటనలు మరియు ప్రోత్సాహక సామాగ్రిలో దేనిలోనైనా స్పష్టతతో ఉంటుంది మరియు తప్పుదారి పట్టించదు.

4.9. ఏదైనా లావాదేవీ లోనికి ప్రవేశించే ముందు కంపెనీ తన కస్టమర్లకు వడ్డీ రేట్లు, వార్షికం చేయబడిన శాతం రేటు (APR), ఛార్జీలు, లెక్కింపు చేసే పద్ధతి వంటి ఆర్థికపరమైన

సమాచారము అంతటినీ బ్రోచర్లు, వెబ్‌సైట్, పోస్టర్ల ద్వారా లేదా కస్టమర్లతో జరిపే సమావేశాల సందర్భంగా తెలియజేస్తుంది.

4.10. వడ్డీ రేట్లు / ఛార్జీలలో ఏవైనా మార్పులు ఉన్న పక్షములో లేఖలు లేదా ఏదైనా సాధారణ లేదా బహిరంగ ప్రకటన లేదా ప్రదర్శనల రూపము ద్వారా ఎప్పటికప్పుడు తన కస్టమర్లకు తెలియజేస్తూ ఉండడానికి కంపెనీ కృషి చేస్తుంది.

4.11. ఋణగ్రహీత యొక్క ప్రయోజనాన్ని ప్రభావితం చేసే సమాచారం అంతటినీ ఈ క్రింది అంశాలతో సహా, వీటికే పరిమితం కాకుండా పారదర్శకతను నిర్ధారించుకోవడానికై సముచితమని భావించబడే రూపములో మరియు అట్టి తీరులో కంపెనీ వెల్లడి చేస్తుంది:

i. లోన్ దరఖాస్తును ప్రక్రియ జరపడానికి గాను చెల్లించవలసిన ఫీజులు/ ఛార్జీలు;

ii. వార్షికం చేయబడిన వడ్డీ రేటు మరియు దానియొక్క వర్తింపు పద్ధతి

iii. వార్షికం చేయబడిన శాతము రేటు (APR)

iv. ఒకవేళ లోన్ మొత్తము గనక మంజూరు చేయబడకపోతే, తిరిగి చెల్లించదగిన ఫీజు మొత్తము, ఏదైనా ఉంటే.

v. ముందస్తు చెల్లింపు ఐచ్ఛికాలు మరియు ఛార్జీలు, ఏవైనా ఉంటే;

vi. ఆలస్యపు తిరిగిచెల్లింపుకు గాను జరిమానా, పెద్ద అక్షరాలలో, ఏదైనా ఉంటే;

vii.మార్పిడి ఛార్జీలు, ఏవైనా ఉంటే (నిర్ధారిత రేటు నుండి ఫ్లోటింగ్ రేటుకు లేదా అటుదిటుగా లోన్ మార్పిడి చేయడం);

viii. వడ్డీ పునః-కూర్పు చేసుకునే క్లాజు యొక్క ఉనికి, ఏదైనా ఉంటే;

ix. ఋణగ్రహీత యొక్క ఆసక్తిని ప్రభావపరచే ఏదైనా ఇతర విషయము.

4.12. ఋణగ్రహీతలు వడ్డీ, ఋణం యొక్క ప్రాసెసింగ్ మరియు మంజూరులో ఇమిడి ఉండే ఛార్జీలు మరియు రుసుములు అన్నింటినీ తెలుసుకొని ఉండేలా చూసుకోవడానికి ఈ వెల్లడింపు చేయబడుతుంది. సమానముగా ఉండాల్సిన వాటిలో వివక్షాపూరితమైన ఎటువంటి చర్యకు కూడా కంపెనీ పాల్పడబోదు.

4.13. వడ్డీ రేట్లలో మరియు ఛార్జీలలో జరిగే మార్పులు భవిష్యత్తు తేదీ నుండి మాత్రమే అమలు లోనికి వచ్చేలా కంపెనీ చూసుకుంటుంది.

4.14. వడ్డీ రేట్లు మరియు ప్రాసెసింగ్ మరియు ఇతర ఛార్జీలను నిర్ణయించడంలో కంపెనీ యొక్క డైరెక్టర్ల మండలి సముచితమైన అంతర్గత సూత్రాలు మరియు పద్ధతులను నెలకొల్పుతుంది.

4.15. ఒప్పందపత్రము క్రింద చెల్లింపు లేదా పనితీరు యొక్క ఉపసంహారణ/ పెంపుదల గురించిన నిర్ణయము ఋణఒప్పంద పత్రమునకు అనుగుణంగా ఉంటుంది.

## 5. ఋణాలు (లోన్లు)

5.1. కంపెనీ తన యధావిధి వ్యవహార క్రమములో, ఎల్లప్పుడూ ఒక లోన్ పొందడానికి పాటించవలసిన ప్రక్రియ మరియు పద్ధతి గురించి తన కస్టమర్లకు దిశానిర్దేశం చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది.

5.2. ఆస్తి యొక్క హక్కును సరిచూసుకోవడానికి అవసరమైన సమాచారము, దస్తావేజులు, వ్యక్తి మరియు/లేదా ప్రతిపత్తిసంస్థ యొక్క గుర్తింపు, మరియు గ్యారంటీలతో సహా అందజేయబడే సెక్యూరిటీ అన్నింటినీ పరిశీలించిన మీదట ప్రతి దరఖాస్తు దాని యోగ్యత ఆధారంగా స్వతంత్రంగా పరిగణించబడుతుంది.

5.3. ఋణగ్రహీత యొక్క ఋణ యోగ్యతను విశ్లేషించి అంచనా వేయడానికి గాను కంపెనీ ఋణగ్రహీతపై తగిన శ్రద్ధాపూర్వక నిఘాను చేపడుతుంది, ఏదైనా ఋణ దరఖాస్తును మంజూరు చేసే లేదా తిరస్కరించే ముందు దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవడంలో ఇది ఒక ముఖ్యమైన ప్రాతిపదికగా ఉంటుంది.

5.4. అందుకోబడిన ఋణదరఖాస్తులన్నింటికీ కంపెనీ, అందినట్లుగా తెలియజేసే ఒక రశీదును అందజేస్తుంది. ఋణదరఖాస్తులు ఎంత సమయము లోపున పరిష్కరించబడతాయో ఆ సమయ వ్యవధి కూడా ఆ అక్నాలెడ్జ్‌మెంట్ లో కనబరచబడి ఉంటుంది.

5.5. మంజూరు లేఖ, ఋణ ఒప్పందపత్రము లేదా ఇతరత్రా ద్వారా మంజూరు అయిన ఋణం మొత్తము, వార్షిక వడ్డీ రేటు మరియు అది వర్తించు పద్ధతి, ఎపిఆర్, మరియు ఇతర ఛార్జీలతో పాటుగా షరతులు మరియు నియమ నిబంధనలను ఇంగ్లీష్ లేదా ఇతర స్థానిక భాషలో అతను/ఆమె అర్థం చేసుకోగలిగే విధంగా కంపెనీ ఋణగ్రహీతకు లిఖిత పూర్వకంగా తెలియజేస్తుంది మరియు ఋణగ్రహీతచే ఈ షరతులు మరియు నియమ నిబంధనలు ఆమోదించబడినట్లుగా రికార్డులో ఉంచుతుంది.

5.6. ఆలస్యపు తిరిగిచెల్లింపుకు గాను విధించబడే అపరాధపు వడ్డీని, ఏదైనా ఉంటే, పెద్ద అక్షరాలలో కంపెనీ ఋణ ఒప్పందపత్రములో మరియు వార్షికం చేయబడిన ప్రాతిపదికన ముఖ్య వాస్తవ ప్రకటన (KFS)లోనూ, కనబరుస్తుంది. అటువంటి అపరాధపు వడ్డీ లోన్ యొక్క బకాయీ మొత్తముపై ఆధారపడి ఉంటుంది.

5.7. ఋణ ఒప్పందపత్రమును వ్రాసుకున్న మీదట, కంపెనీ, సంతకం చేయబడిన KFS (RBI చే నిర్దేశించబడిన ఫార్మాట్ యందు సమాచారమును కలిగియున్నది) కాపీ, ఋణ ఉత్పాదన యొక్క సారాంశము, మంజూరు లేఖ, షరతులు మరియు నిబంధనలు, ఖాతా స్టేట్‌మెంట్లు, కంపెనీచే

నియమించుకోబడిన ఋణ సేవా ప్రదాతల (LSPలు) గోప్యతా పాలసీలు/డిజిటల్ లెండింగ్ దరఖాస్తులు (DLAలు) అన్నింటినీ పొందుపరుస్తుంది. ఋణగ్రహీతచే అర్థం చేసుకోబడిన విధంగా ఋణ ఒప్పందములో పేర్కొనబడిన జతపత్రాల యొక్క ప్రతి నకలు ఋణ ఒప్పంద పత్రముతో జతపరచబడి ఉంటుంది.

5.8. హామీదారులచే వ్రాసి ఇవ్వబడిన హామీ లేఖల విషయంలో, సదరు లేఖ వారి కర్తవ్య బాధ్యతలు, నష్టబాధ్యతలు మరియు ప్రధాన కస్టమరు/ఋణగ్రహీత యొక్క బకాయిలను చెల్లించమని అడగడం వంటి పర్యవసాన పరిస్థితులు అన్నింటినీ కలిగి ఉండేలా కంపెనీ చూసుకుంటుంది.

5.9. పొందబడిన ఋణాలు ఏవైనా ఉంటే, బాకీ ఉన్న మొత్తాలు అన్నియునూ తిరిగి చెల్లించిన తర్వాత లేదా ఋణం యొక్క మొత్తం బాకీని వసూలు చేసుకున్న తర్వాత, ఋణగ్రహీతపై వారికి ఉండగల ఏవేని ఇతర క్లెయిము కొరకు ఏదేని చట్టబద్ధమైన హక్కు లేదా బాధ్యతను బట్టి, ధరావత్తు చేయబడిన ఆస్తులు అన్నింటినీ కంపెనీ విడుదల చేస్తుంది. ఒకవేళ అటువంటి హక్కును వినియోగించుకోవలసి వచ్చిన పక్షములో, మిగిలియున్న క్లెయిములు మరియు సంబంధిత క్లెయిములు పరిష్కరించబడే /చెల్లించబడే వరకూ కంపెనీ ఏ పరిస్థితుల క్రింద ధరావత్తు ఆస్తులను నిలుపుకోవలసిన అర్హత ఉందో దాని గురించి పూర్తి వివరాలతో సహా ఋణగ్రహీతకు నోటీసు ఇవ్వబడుతుంది.

5.10. సంబంధిత అంశాలను పరిగణనలోనికి తీసుకొని కంపెనీ ఒక వడ్డీ రేటు నమూనాను అవలంబిస్తూ, ఋణాలు మరియు అడ్వాన్సులపై వసూలు చేయవలసిన వడ్డీ రేటును నిర్ధారిస్తుంది.

5.11. వడ్డీ రేటు మరియు విభిన్న తరహా ఋణగ్రహీతలకు వేరే విధమైన వడ్డీ రేటును వసూలు చేయడానికి గల ముప్పు మరియు సహేతుకత యొక్క తారతమ్యతల కొరకు విధానము ఋణగ్రహీత లేదా కస్టమరుకు దరఖాస్తు ఫారములో వెల్లడి చేయబడి ఉంటుంది మరియు మంజూరు లేఖలో బహిరంగంగా తెలియజేయబడి ఉంటుంది మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ పైన అందుబాటులో ఉంచుతుంది లేదా కంపెనీ నిర్ణయించే దానిని బట్టి సంబంధిత వార్తాపత్రికలలో ప్రచురిస్తుంది.

## 6. బాకీలు వసూలు చేసుకొనుట

6.1. కస్టమర్లకు తమ బకాయిలకు సంబంధించిన సమాచారం అంతటినీ కంపెనీ వారికి అందజేస్తుంది మరియు వాటిని చెల్లించడానికి సహేతుకమైన సమయాన్ని ఇస్తుంది.

6.2. కంపెనీ తన ప్రయోజనాన్ని పరిరక్షించుకుంటూనే, ఋణాలు తిరిగి చెల్లించని కస్టమర్ల నుండి బకాయిలను రాబట్టుకోవడానికి గాను ఒప్పించి నచ్చజెప్పే పద్ధతులతో సహా సహేతుకమైన మరియు న్యాయబద్ధమైన చర్యలను తీసుకుంటుంది.

6.3. కస్టమర్లతో సముచితమైన రీతిలో వ్యవహరించుటకై, సిబ్బందికి తగినంతగా శిక్షణ ఇచ్చే విధంగా కంపెనీ చూసుకుంటుంది.

## 7. సాధారణ అంశాలు

7.1. ఋణగ్రహీతలకు తన ఉత్పత్తులను అందించడానికి గాను నియమించుకున్న ఏజెంట్లు, LSPలు మరియు DLAల పేర్లను కంపెనీ తన వెబ్‌సైట్ పైన ప్రదర్శిస్తుంది.

7.2. ఋణగ్రహీతలకు కల్పించిన ఋణ సదుపాయమును తిరిగి వసూలు అయ్యేలా చూసుకోవడానికి గాను, కంపెనీ KFS లో, కంపెనీచే నియమించబడిన సంబంధిత రికవరీ ఏజెంటు పేరును ఋణగ్రహీతకు వెల్లడి చేస్తుంది.

7.3. లోన్ ఒప్పందము యొక్క షరతులు మరియు నియమ నిబంధనలలో ఇవ్వబడియున్న ఆవశ్యకతల కొరకు తప్ప (ఇదివరకు ఋణగ్రహీతచే వెల్లడి చేయబడని సమాచారము ఏదైనా దృష్టికి వచ్చియుంటే తప్ప) ఋణగ్రహీత వ్యవహారాలలో కంపెనీ జోక్యము చేసుకోకుండా ఉంటుంది.

7.4. వ్యక్తిగతమైన ఋణగ్రహీతలకు మంజూరు చేసిన ఫ్లోటింగ్ రేటు అవధి ఋణాలపై కంపెనీ, ముందస్తుగా ముగించుకునే ఛార్జీలు/ ముందస్తు- చెల్లింపు అపరాధ రుసుములను విధించబోదు.

7.5. ఒకవేళ ఋణం పొందిన ఖాతాను బదిలీ చేయుటకై ఋణగ్రహీత నుండి అభ్యర్ధన అందిన పక్షములో, సమ్మతి లేదా ఇతరత్రా అనగా., కంపెనీకి ఉన్న అభ్యంతరము, ఏదైనా ఉంటే, అభ్యర్ధన అందిన తేదీ నుండి 21 రోజుల లోపున తెలియజేయబడుతుంది. అటువంటి బదిలీ, చట్టసమ్మతమైన పద్ధతిలో పారదర్శకమైన ఒప్పంద షరతులకు లోబడి ఉంటుంది.

## 8. కంపెనీచే ఆర్థికసహాయం అందించబడిన ఉత్పత్తులను తిరిగి స్వాధీనం చేసుకొనుట

8.1. ఋణగ్రహీతతో కుదుర్చుకొనే ఒప్పందము/ఋణ ఒప్పంద పత్రములో కంపెనీ, ఆస్తిని తిరిగి స్వాధీనము చేసుకొనే చట్టబద్ధమైన అధికారము కల్పించే అంతర్నిర్మిత పరిచ్ఛేదమును కలిగి ఉంటుంది.

8.2. ఈ క్రింది విషయాలకు సంబంధించి ఒప్పందము/ఋణ ఒప్పంద పత్రము యొక్క షరతులు మరియు నియమాలు ఈ క్రింది నిబంధనలను కలిగి ఉంటాయి: (i) స్వాధీనపరచుకునే ముందుగా నోటీసు కాలవ్యవధి; (ii) నోటీసు కాలవ్యవధిని రద్దు చేయగలిగిన పరిస్థితులు; (iii) ధరావత్తు ఆస్తిని స్వాధీనము చేసుకునేందుకు పద్ధతి; (iv) ఆస్తిని అమ్మడానికి/వేలం వేయడానికి ముందు తిరిగి చెల్లింపుల కొరకు ఋణగ్రహీతకు ఆఖరి అవకాశం ఇవ్వడానికి సంబంధించిన ఏర్పాట్లు; (v) ఋణగ్రహీతకు స్వాధీనం చేయడానికై పద్ధతి మరియు (vi) ఆస్తి యొక్క అమ్మకం/వేలం వేయడానికి పద్ధతి.

8.3. ఋణ ఒప్పందపత్రములో పేర్కొనబడిన జతపత్రాల ప్రతియొక్క నకలుతో పాటుగా ఋణ ఒప్పందపత్రము యొక్క ఒక నకలును పొందుపరచడం ద్వారా అట్టి షరతులు మరియు నిబంధనల యొక్క ఒక నకలును ఋణగ్రహీతకు అందుబాటులో ఉంచాలి.

## 9. ఫిర్యాదులు మరియు విజ్ఞప్తులు

9.1. కంపెనీ యొక్క డైరెక్టర్ల మండలి సంస్థ లోపున విజ్ఞప్తి పరిష్కార యంత్రాంగమును నెలకొల్పింది, అది ఇక్కడ అందుబాటులో ఉంది https://whizdmfinance.com/grievance- redressal/.

9.2. ఫిర్యాదులు మరియు విజ్ఞప్తులన్నింటినీ సహేతుకమైన సమయం లోపున పరిష్కరించడానికి/ ప్రస్తావించడానికి గాను కంపెనీ కృషి చేస్తుంది మరియు తమ ఫిర్యాదుల యొక్క స్థితిని కస్టమర్లకు తెలియజేస్తూ ఉంటుంది.

9.3. కస్టమర్లు తమ ఫిర్యాదులు లేదా విజ్ఞప్తులను దాఖలు చేయడానికి మరియు/లేదా సమర్పించడానికి గాను కంపెనీ తన ప్రతి బ్రాంచీల లోనూ, ఏవైనా ఉంటే, మరియు కార్యాలయాల్లోనూ తగిన సదుపాయాలను అందుబాటులో ఉంచుతుంది.

9.4. తన విజ్ఞప్తి పరిష్కార పద్ధతి తన వెబ్‌సైట్ పైన అందుబాటులో ఉంచబడేలా కంపెనీ చూసుకుంటుంది.

9.5. వైకల్యం ఆధారంగా శారీరకంగా / కంటిచూపు పరంగా సవాళ్ళు కలిగియున్న దరఖాస్తుదారులకు ఋణ సౌకర్యాలతో సహా తన ఉత్పత్తులు మరియు సదుపాయాలను కల్పించుటలో కంపెనీ ఎటువంటి వివక్షనూ చూపదు. తదుపరిగా, కంపెనీ, ఇందులో అందించబడిన ప్రస్తుతమున్న విజ్ఞప్తి పరిష్కార విధానము క్రింద, వైకల్యముతో ఉన్న వ్యక్తుల విజ్ఞాపనలు పరిష్కారం చేయబడేలా కంపెనీ చూసుకుంటుంది.

## 10. నియమావళి యొక్క సమీక్ష

సదభ్యాసాల నియమావళి మరియు యాజమాన్యము యొక్క వివిధ స్థాయిలలో విజ్ఞాపన పరిష్కార వ్యవస్థ యొక్క పని విధానంపై ఆచరణాత్మక సమ్మతి గురించి డైరెక్టర్ల మండలి కాలానుగత సమీక్షను నిర్వహిస్తుంది. ఈ నియమావళి యొక్క సమ్మతివహింపు తీరును GRO కాలానుగతంగా సమీక్షిస్తారు మరియు అట్టి సమీక్ష యొక్క క్రోడీకృత నివేదిక బోర్డుకు సమర్పించబడవచ్చు.